క్రీడలతో మానసికోల్లాసం

పాలకవీడు, డిసెంబర్ 24 : క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుందని నేరేడుచర్ల కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తీగల శేషి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో చేపట్టిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణతో వారి ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జనార్దన్‌రెడ్డి, సురేశ్, రమేశ్, అన్వేశ్, రాము పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిలుకూరు, డిసెంబర్ 24 : చిలుకూరు జడ్పీహెచ్ఎస్ 1990-91 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకుని సరదగా గడిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

సూర్య దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సూర్య దేవాలయంలో మహా సౌర హోమం

అర్వపల్లి, డిసెంబర్ 24 : మండలంలోని తిమ్మాపురం అఖండ జ్యోతి స్వరూప సూర్య నారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయా సమేత సూర్య నారాయణస్వామికి అలంకరణ చేశారు. మధ్యాహ్నం యజ్ఞశాలలో మహా సౌరహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై క్షేత్ర ఆవరణలో రామకోటి స్థూపాలను దర్శించుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలిమెట్ల : 9182777638

గిరిజన బిడ్డ దాస్యనాయక్‌కు ఐఆర్ఎస్‌గా పదోన్నతి

- ఇన్‌కంట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియామకం

దేవరకొండ, డిసెంబర్ 24 : కొండమల్లేపల్లి మండలం గాజీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చింతచెట్టుతండాకు చెందిన నేనావత్ దాస్యనాయక్‌కు ఐఆర్ఎస్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఇన్‌కం ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చింతచెట్టు తండాకు చెందిన నేనావత్ రాములునాయక్, దేవీ బాయి దంపతుల మూడో కుమారుడు దాస్యనాయక్ విద్యాభ్యాసమంతా ప్రభుత్వ విద్యాలయాల్లోనే కొనసాగింది. ఏడో తరగతి వరకు ముడుదండ్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో, 10వ తరగతి దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ దేవరకొండ బాలుర జూనియర్ కళాశాలలో చదివారు. హైదరాబాద్‌లోని న్యూ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ (బయోకెమిస్ట్రీ) చదువుతుండగానే 1993లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌కు ఎంపికై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు ఐఆర్ఎస్‌గా పదోన్నతి పొందారు. ఇన్‌కం ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా ఈ నెల 22న ఉత్తర్వులు అందుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో త్వరలోనే పోస్టింగ్ ఇవ్వనున్నట్లు దాస్యనాయక్ తెలిపారు. ఐఆర్ఎస్‌గా పదోన్నతి పొందిన గిరిజన బిడ్డ దాస్యనాయక్‌కు గ్రామస్తులు, చిన్ననాటి మిత్రులు అభినందనలు తెలిపారు.

దాస్యనాయక్

పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తాం

- 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం
- ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, డిసెంబర్ 24 : రాబోయే రెండు మూడేండ్లలో దేవరకొండ నియోజక వర్గంలోని డిండి ఎత్తిపోతల, పెండ్లిపాకల రిజర్వాయర్, నక్కలగండి తదితర పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసి 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే బాలూనాయక్ తెలిపారు. అదివారం మండల కేంద్రంలోని కన్యక పరమేశ్వరి అలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అనంతరం దేవరకొండ ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యర్యంలో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణాధర్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ ఎంఏ ఖైసర్‌ఖాన్, ఉప సర్పంచ్ గంధం సురేశ్, నాయిని మాధవరెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, పూరే జనార్దన్, నీలా లక్ష్మయ్య, నీలం శ్రీనివాస్, రామకృష్ణ, ముత్యాలు పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మహాలక్ష్మమ్మ జాతరలో ఎమ్మెల్యే బాలూనాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించింది. ఎంపీపీ పార్వతీచందునాయక్, జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాన్ యాదవ్ పాల్గొన్నారు.

నేరెడుగొమ్ము(చందంపేట) : నేరెడుగొమ్ము మండలంలోని చిన్నమునిగల్‌కి చెందిన బానోతు సునీల్, సంధ్య దంపతులు ఇటీవల మృతిచెందారు. దాంతో వారి కుమార్తె సంజన చదువుకు అయ్యే ఖర్చును భరించేందుకు జీఆర్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. ఆదివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారికి ఎమ్మెల్యే బాలూనాయక్ చేతుల మీదుగా రూ.5 వేలను ఆర్థిక సాయంగా అందజేసింది.

కొండమల్లేపల్లి: సన్మాన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

రైతులకు సన్మానం

నేరేడుచర్ల, డిసెంబర్ 24 : మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతి, జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలువురు రైతులను ఘనంగా సన్మానించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నముఖ అయిన రైతులను గౌరవించుకోవల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందన్నారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ద్వారా వారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రైతులు కట్టా చంద్రారెడ్డి, సుంకరి శ్రీరామమూర్తి, నామ సత్యనారాయణ ప్రసాద్, సిరికొండ బుచ్చయ్య, రాజేశ్వరి, కొణతం సైదిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రావిరాల కోటయ్యను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బట్టు మధు, కాంత్రి, సత్యనారాయణరెడ్డి, రామస్వామి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావ్, యూసుఫ్, సైదులు, కల్పన, వెంకటేశ్వర్లు, మోహన్‌చంద్ర పాల్గొన్నారు.

నేరేడుచర్లలో రైతులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

శ్రీనివాస్‌నగర్‌లో చోరీ

- బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 24 : తాళం వేసిన ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడి బంగారు ఆభరణాలు, నగదును అపహరించుకుపోయారు. ఈ ఘటన మిర్యాలగూడ మండల పరిధి శ్రీనివాస్ నగర్‌లో శనివారం రాత్రి జరిగింది. రూరల్ ఎస్ఐ దోరెపల్లి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు హైదరాబాద్‌లో ఉంటున్న తన కుమారుడికి డెంగీ జ్వరం రావడంతో ఈ నెల 18న ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లాడు. ఆదివారం ఉదయం వెంకటేశ్వర్‌రావు ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న విద్యాసాగర్ అనే వ్యక్తి వెంకటేశ్వర్‌రావుకు ఫోన్ చేసి గేటుకు తాళం వేసే ఉంది ఇంటి తలుపులు మాత్రం తెరిచి ఉన్నట్లు తెలిపాడు. వెంకటేశ్వర్‌రావు హుటాహుటిన శ్రీనివాస్‌నగర్‌కు వచ్చి చూడగా ఇంటి, బీరువా తాళాలు, కబోర్డు తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించాడు. పరిశీలించగా బీరువాలో ఉన్న సుమారు 13 తులాల బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. పోలీసులకు సమాచారమివ్వగా నల్లగొండ క్లూస్ టీమ్, డీఎస్పీ వెంకటగిరి చోరీ ప్రదేశాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి అర్బన్, డిసెంబర్ 24 : హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రంగారెడ్డి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ పోటీల్లో భువనగిరి పట్టణం మాంటిస్సోరీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 33కేజీల విభాగంలో శ్రీపాద అద్వితి వెండి పథకం సాధించగా, 24 కేజీల విభాగంలో శరణ్యకు బంగారు పథకం, 28 కేజీల విభాగంలో లహరిరెడ్డి కాంస్య పథకాన్ని సాధించినట్లు తైక్వాండో మాస్టర్లు కృష్ణ, రాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బాల్నెంపల్లిలో అయోధ్య తలంబ్రాల ఊరేగింపు

అడవిదేవులపల్లి, డిసెంబర్ 24 : అయోధ్య రాములవారి తలంబ్రాలు మండల కేంద్రానికి చేరుకోగా ఆదివారం బాల్నెంపల్లి గ్రామంలో తలంబ్రాలకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తలంబ్రాలకు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కిరణ్‌కుమార్‌శర్మ పాల్గొన్నారు.

త్రిపురారం: తలంబ్రాల పంపిణీకి రామస్వామి ఆలయంలో కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామగ్రామాన ప్రతి ఇంటికి తలంబ్రాలు వెళ్లాలన్న లక్ష్యంతో కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమీవర్‌రెడ్డి తెలిపారు. సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించారు. మనోహర్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

గిరిజనులకు చట్టాలపై అవగాహన

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 24: మండలలోని ఎర్రచెరువుతండాలో ఆది వారం గిరిజనులకు చట్టాలపై సమాచార హక్కు చట్టం ప్రజావేదుల న్యాయ సేవా సమితి నాయకులు అవగాహన కల్పించారు. ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు క్రాంతికుమార్ మాట్లాడారు.

చెరువులో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 24 : చెరువులో దూకి మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన హారిక అనే మహిళ జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా అక్కడే ఉన్న స్థానికులు గమనించి ఆమెను కాపాడి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేయగా ఆమె నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో సఖీ సెంటర్‌కు తరలించారు. మహిళను కాపాడడంలో తెగువ చూపిన పట్టణంలోని జమ్మిగడ్డకు చెందిన గుండారపు నవీన్‌ను పలువురు మెచ్చుకున్నారు.